# సావిత్రి

## కరిగిపోయిన కర్పూరకళిక

డా. కంపల్లె రవిచంద్రన్



ప్రచురణ
కంఠంనేని వెంకటేశ్వరరావు
సత్తెనపల్లి

# సావిత్రి

## కరిగిపోయిన కర్పూరకళిక

రచన

**డా. కంపల్లె రవిచంద్రన్**

ప్రచురణ

**కంఠంనేని వెంకటేశ్వరరావు**

సత్తెనపల్లి

# Savitri

*Karigipoyina Karpoorakalika*
*(Life history of Famous Telugu Film Actress Savitri)*

© with writer

*Written by*
Dr. Kampalle Ravichandran
Cell : 98487 20478

*Published by*
Kantamneni Venkateswara Rao
Sattenapalli, Cell : 92471 82223

*First Print*
*December 6, 2015 (80th Birthday of Savitri)*

*First Cover :* Pinisetty

*Fourth Cover :* Vasu

*Title Design :* Setlem Chandramohan

*Copies* : 1000

**₹ 250.00**

*For Copies*
Navodaya Book House
Kachiguda, Hyderabad-500 027, Ph : 040-24652387

Visalandhra Book House all Major Book Shops

Dr. Kampalle Ravichandran,
Tirupathi, Cell : 98487 20478

*Online :* www.anandbooks.com
www.kinige.com

*D.T.P. :* Vanga Chakradhar

*Layout :* Lakshmi Prasanna Graphics
2/5 Arundelpet, Guntur-2, 98660 16690

*Printed at*
Charita Impressions, Hyderabad.

# తారహారం

'సావిత్రి ఒక సుందర దృశ్యం. ఒక విషాద కావ్యం. స్వయంకృషితో ఎదిగింది. స్వయంకృతాపరాధంతో ఒరిగింది.' అని మీరు మీ చేతుల్లో ఉన్న యీ పుస్తకం చదివి తెలుసుకోబోతున్నారు. ఇప్పటికి ఎన్నోకొన్నిమార్లు యిలా తెలుసుకొనే వుంటారు. అయినా ఎప్పటికప్పుడే కొత్తగా తెలుసుకుంటున్నట్లే వుంటుంది. అదీ సావిత్రి ఆకర్షణ.

మనలో చాలామందికి సినిమా ప్రబలమైన బలహీనత. తెరపై కనిపించే తారలు నిజ జీవితంలో ఎలా వుంటారో, ఏం చేస్తుంటారో తెలుసుకోవాలనే అనవసర కుతూహలం సగటు సినిమా అభిమాని రక్తంలో ఇంకివున్న గుణం. ఇప్పుడంటే టీ.వి. వలన సినిమా తారలందరూ మన నట్టింట్లోనే ఉన్నట్లు అయిపోవటమేకాక, ట్విట్టర్, ఫేస్‌బుక్ లాంటి వాటిద్వారా వాళ్లు యేమి తింటారో, యేమి తాగుతారో, సన్నబడటానికి యేమి చేస్తున్నారో, లావెక్కటానికి యేమి చేశారో ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ మనకు తెలిసిపోతున్నాయి.

ఈ బాపతు సామాజిక మాధ్యమాలు లేనిరోజుల్లో నటీనటుల విషయాలు తెలుసుకోవడం, వారి గురించి గాలి, నీలి వార్తలు పోగెయ్యటం; నలుగురికీ పంచటం ఆనందంగాను, కాలక్షేపంగాను వుండేది కొందరికి.

గొప్ప నటనాప్రతిభను ప్రదర్శించి నాలుగుకాలాలపాటు తలచుకొనే పాత్రలు ధరించి, నీరసపాత్రలకు కూడా జవజీవాలనిచ్చి ప్రేక్షకుల మనసులలో పదిలంగా నిలిచిపోయిన నటులను ప్రశంసనాత్మకంగా తలచుకొనేవారికి కూడా కొదవలేదు.

పై రెండు వర్గాలవారికి 'సావిత్రి' గొప్ప ముడిసరుకు.

మంచోచెడో సినిమానటులు మన జీవితంలోని దుఃఖంలో, ఆనందంలో భాగం. వీరందరిలోకి సావిత్రి చాలా ప్రత్యేకం. సావిత్రికి ముందుతరంలోను, సమకాలీనంగాను గొప్ప నటీమణులున్నారు. అయినా ఆవిడ గడిపిన తెరమీద జీవితం, నిజజీవితం వంటివి గడిపినవారు లేరేమో! ఉన్నా అతి అరుదుగా వుండి వుంటారు. ఆమె నటనను ఆనందిస్తూ 'అబ్బో!' అనేవారు ఆవిడ నిజజీవితాన్ని తెలుసుకొన్నప్పుడు 'అయ్యో!' అనకుండా వుండలేరు. ఈ తరం నటీనటులకు ఆవిడ నటన ఆరాధ్యం అవునో కాదోకాని, ఆమె బ్రతుకుమాత్రం పెద్ద గుణపాఠం.

అర్థం చేసుకునే ఇల్లాలిగా, సర్దుకుపోయే ఇంటికోడలిగా, ప్రేమను పంచే అక్కగా, మమతను పంచుకొన్న చెల్లిగా, మనసెరిగి మురిపించే ప్రేయసిగా, అండగా నిలబడే స్నేహితురాలిగా – సావిత్రి వైవిధ్యభరితమైన పాత్రలను పోషించింది. ఆమె ముందుతరంవారికిగానీ, తరువాతి తరంవారికిగానీ మూసకట్టు పాత్రలే ఎక్కువ. ఒకటి రెండు చలనచిత్రాలలో ఒకే రకం పాత్రవేసి మెప్పిస్తే, ఇక జీవితాంతం ఆ రకం పాత్రలే కోరకుండా వరించి వచ్చేవి. సావిత్రి అదృష్టమో, ప్రేక్షకుల అదృష్టమో కానీ ఆమెకి ఈ పరిస్థితి రాలేదు.

అందుకే సావిత్రి అభిమానగణం నాటికీ నేటికీ స్థిరంగా వున్నారు. సావిత్రిని అభిమానించడంకూడా ఒక సంస్కారంగా భావించే కంఠంనేని వెంకటేశ్వరరావు గారు ఆమె గురించి ఒక చిన్న పుస్తకం వేయాలని భావించారు. ఆ చిన్న పుస్తకం 'ఇంతింతై...' యీ పరిమాణానికి చేరింది.

సావిత్రి గురించి వచ్చిన అతికొద్ది పుస్తకాలలో 'మహానటి సావిత్రి వెండితెర సామ్రాజ్ఞి ' ఒకటి. రచయిత్రి గార్లపాటి పల్లవిగారి సరళ సుబోధక చక్కని వచనశైలిని తెలుగు విశ్వవిద్యాలయం కూడా గుర్తించి సత్కరించింది. ఆ పుస్తకాన్ని కొట్టే పుస్తకం మరొకటొస్తుందని  మేము భావించలేదు.

పల్లవిగారి పుస్తకంతో సంబంధం లేకుండా ఈ కార్యాన్ని సులభసాధ్యం చేసినవారు డాక్టర్ కంపల్లె రవిచంద్రన్. వయసుకి  పిన్న అయినా చెప్పే విషయాలు సముద్రమంత లోతువి. అమితమైన జ్ఞాపకశక్తి, విషయ సేకరణాసక్తి, పెద్దలతో పరిచయాలు వారి రచనావ్యాసంగానికి పెట్టనికోటలు. చలనచిత్ర రంగానికి సంబంధించి రవిచంద్రన్ రచించిన పుస్తకాలు పాఠకులను కట్టిపడేశాయి. ఆయన రచనల్లో ఆయనకు మాత్రమే తెలిసి మనకు ఏమాత్రము తెలియని, విభ్రమానికి గురిచేసే విశేషాలు బోలెడు. సావిత్రిని మనస్తత్త్వశాస్త్రపరంగా  విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రాశాడీ 'ట్రెండ్‌సెట్టర్'.

సావిత్రి ఛాయాచిత్రాలు కొన్ని యిచ్చి పల్లవి, పంచకర్ల రమేష్, మాటూరి సూరిబాబు, మధురమీనాక్షి ఫోటోఫ్రేమ్స్ & లామినేషన్స్ వారు ఈ పుస్తకానికి నిండుదనం తెచ్చారు. వారికి అభినందనలు.

స్నిగ్ధ దరహాస సావిత్రిని చిత్రించిన పినిశెట్టిగారికి, విషాదభరలాలస సావిత్రిని చిత్రించిన వాసు గారికి అభినందనలు.

*– కంఠంనేని వెంకటేశ్వరరావుగారి మిత్రులు*

# ముందుకు వెళ్లేముందు...

ఏనాటి నుంచో మహానటి సావిత్రి గారిపై ఒక విలక్షణమైన Pictorial Album వెలువరించాలని నా ప్రగాఢమైన కోరిక. ఆ విషయాన్నే ఎప్పటికప్పుడు నా పబ్లిషర్ సూరిబాబుతో (క్రియేటివ్ లింక్స్, హైదరాబాదు) అంటూనే ఉండేవాణ్ణి. ఆ ప్రయత్నంలో భాగంగా సావిత్రిగారి ఫోటోలు ఇరువురమూ పోటీలు పడి సేకరించాం కూడా. ఈ ప్రాజెక్టు మా ఇద్దరి మనసుల్ని కుమ్మరిపురుగు తొలిచినట్లు తొలచివేసింది. ఇలా ఉండగా నాకు బాగా పరిచయమున్న ఓ ప్రముఖ వ్యక్తి ఫోను చేసి "ఈ ఏడాది డిసెంబరు ఆరవ తేదీకి సావిత్రి గారి ఎనభయ్యవ పుట్టినరోజు వస్తోంది. ఆ సందర్భంగా ఏదైనా ఒక పుస్తకం వేద్దామనుకుంటున్నాం. మీరు ఒకసారి మా ఊరు వస్తే బాగుంటుంది" అన్నారు.

కారణాలు ఏమైనా గానీ ఆ ప్రాజెక్టు అటకెక్కింది. కాస్త నిశ్శబ్దమావరించింది మనసులో. ఇదిలా ఉండగా గుంటూరు నుండి ఒక మిత్రుడు ఫోన్ చేసి "ఏమండీ! సత్తెనపల్లిలో కంఠంనేని వెంకటేశ్వరరావుగారని ఒకరున్నారు. ఆయనకు సావిత్రి గారే పంచప్రాణాలు. ఆయన యీ ఏడాది డిసెంబరులో సావిత్రిపై ఒక చిన్న పుస్తకం ప్రకటించాలని ముచ్చటపడుతున్నారు. మీరు కొన్ని ఫోటోలు, పదిపుటల వ్యాసం మాకు పంపాలి" అన్నారు. వ్యవహారాలన్నీ మాట్లాడుకున్నాం. లంకె కుదిరింది. పని ప్రారంభించాలి. ఎలా...

సావిత్రి గారి కథ ఎంతసేపైనా వినేందుకు సౌకర్యంగానే ఉంటుంది గానీ, రచనకు కష్టతరమైంది, అసౌకర్యమైనది. ఎలా రాయాలి ? ఏమి రాయాలి? పైగా ఇప్పటికే హెచ్.రమేష్‌బాబు, శ్రీమతి పల్లవి, విజయలక్ష్మిగార్ల పుస్తకాలు మార్కెట్లో ఉన్నాయి. పల్లవి గారి పుస్తకమైతే అమ్మకాల్లో ఒక ప్రభంజనమే. వీటితో పాటు 'A Legendary Actress Mahanati Savitri' అని ఇంగ్లీషులో చాలా పెద్దపుస్తకం వచ్చిందని విన్నాను. ఇన్ని ఉండగా నేను తిరిగి సావిత్రి గారి గురించి బుక్ రాయడం ఎంత మాత్రం బాగుంటుంది ? కొంత మథనపడ్డాను. కవిసమ్రాట్ విశ్వనాథ మాలాంటి వాళ్ల కోసమే 'మరలనిదేల రామాయణం బన్నచో....' అని అన్నాడు కదా! ఆ స్ఫూర్తితోనే రాద్దామనుకున్నాను. నాకు ఏదో పిక్టోరియల్

ఆల్బమ్ ఐతే ఓకేగాని ఇలా పుస్తకం రాయడం నా ప్రణాళికలో లేదు. ఎవరైనా రాస్తే బాగుంటుందని అనుకున్నాను. కానీ నేనే రాయాలనుకోలేదు. నాకు మొదటినుండీ అభిమాన తారలు షావుకారు జానకి, జమున. కనుక వారిమీద పుస్తకాలు రాయాలని వుండేది. అంతేగాని సావిత్రిపై పుస్తకం తెద్దామని ఏనాడూ అనుకోలేదు. ఐతే గుంటూరు మిత్రుడు పట్టువదలని విక్రమార్కునిలా ఇంతపని చేయించాడు. మరొకరైతే నేనీపని చేసేవాడిని కాదు.

ఇంతకంటే ప్రధానంగా నా శ్రీమతి వి.ఉమారాణి కూడా సావిత్రిగారి గురించి రాయండి... రాయండి... అని చాలాసార్లు అడిగింది. ఎన్నోసార్లు పల్లవిగారి పుస్తకం చదివి ఏడ్చింది. సరే, ఆమె మాటమేరకు ప్రయత్నించాను. ఇదిగో, ఈ పుస్తకం తయారైంది. ఇందులో నా మనసులో సావిత్రిగారిపై ఎలాంటి అభిప్రాయాలున్నాయో ఆమె గురించి నాకెంత తెలుసో దానిని యథాతథంగా అక్షరీకరించాను. నా మనసు ఏమి చెబితే అదే రాశాను. గుంటూరు మిత్రుడు కూడా నేను రాసింది మార్చకుండా, తగ్గించకుండా కంఠంనేని వారితో చెప్పి అచ్చువేస్తానన్నాడు. ఇలా రాయకూడదేమో, ఇలానే రాయాలేమో అనే కొలతలు ఇందులో లేవు. ఐతే ఇందుకు ఊతంగా దేవులపల్లి కృష్ణశాస్త్రి, చలం, తిలక్, లత, యద్దనపూడి, యండమూరి, కొమ్మనాపల్లి, సౌభాగ్య, జయప్రభ, వంశీకృష్ణ.. తెలుగు సాహిత్యరంగంలోని లబ్దప్రతిష్ఠులభావాలు కొన్ని సందర్భోచితంగా వినియోగించు కున్నాను. వాటితోపాటు 'విశ్వనాథ' భాషలో చెప్పాలంటే ఈ జీవుడి వేదన కూడా. అలా నాలో ఓ స్ఫూర్తిని కలిగించి, ఈ పుస్తకం మరింత పుష్టిగా రావడంలో ప్రధాన భూమిక వహించిన మహనీయులందరికీ కృతజ్ఞతలు అనడం కృతకంగా ఉంటుంది. కనుక... నా నిశ్శబ్దంలోంచే వాళ్లకి అంజలి.

ఇక నేనేపని చేసినా మొట్టమొదట తెలియజేసేది వి.ఏ.కె.రంగారావు గారికే. ఆయన "మాయాబజార్"లో కంచి నరసింహారావులా 'చిరంజీవ! చిరంజీవ! సుఖీభవ! సుఖీభవ!' అని దీవిస్తుంటారు. ఈ పుస్తకానికి ప్రథమ శ్రోత పురాణం వెంకటరమణ (హైదరాబాదు)గారు. ఈయన నాలో ఓ ఉత్సాహాన్ని నింపి ముందుకు సాగేలా చేశారు. ఇక టి.ఎస్.జగన్మోహన్ (హైదరాబాదు) గారి గురించి ఎంత చెప్పినా తక్కువే! వీరికి కృతజ్ఞతలు చెప్పి ఆత్మప్రదక్షిణ చేసుకోలేను. ఆచారం షణ్ముఖాచారి (హైదరాబాదు) గారు చేసే పాటల పుస్తకాల సాయం నేనెలా మరువగలను. పులగం చిన్నారాయణ (హైదరాబాదు), ఎస్.వి.రామారావు

(హైదరాబాదు), డా॥ కె.బి.లక్ష్మి (హైదరాబాదు) అమిర్నేని బాబూ ప్రసాద్ నాయుడు (ఆత్మకూరు), డా॥ ముదివేడు ప్రభాకరరావు (తిరుపతి), శ్రీ కట్టా నరసింహులు (తిరుపతి), కె. రామసూరి (దర్శకులు, హైదరాబాదు), వారి సతీమణి శ్రీమతి సూర్యకాంతి గార్లకు ధన్యవాదాలు.

'గృహమేకదా స్వర్గసీమ'. కుటుంబం చేదోడు లేకుంటే మనుషులు పైకెగబాగలేరు. ఆరోగ్యం జాగ్రత్త అని మందలించే మా అమ్మ కె.గిరిజమ్మ, అర్ధాంగికి అర్థం చెప్పిన నా భార్య వి.ఉమారాణి, 'సావిత్రి' పుస్తకం నువ్వు రాస్తే చూడాలని పదేపదే చెప్పి, ఇప్పుడెందుకు విడిపోయాడో చెప్పని నా మిత్రుడు బి.మల్లికార్జున (పుంగనూరు), నా అసహనాన్ని నిత్యం భరిస్తూ సహనం కోల్పోని నా మిత్రుడు కె.ఆర్.ఆర్.శ్రీనివాసరెడ్డి (అనంతపురం), నా శ్రేయస్సు నా కాంక్షించే ఆచార్య కట్టమంచి మహాలక్ష్మి, సాయి రామలింగారెడ్డి (తిరుపతి) దంపతులు, నా శిష్యుడు ఎం.శివకుమార్ (తిరుపతి), సావిత్రి పూర్తయిందా మామా ? అని అడుగుతూ, మామ 'సావిత్రి' రాస్తున్నాడు, వాణ్ణి డిస్టర్బ్ చేయొద్దని ముద్దుముద్దు మాటలతో నన్ను ఉల్లాసపరిచే నా మేనల్లుడు చి॥ శుశ్రూష్ (కుప్పం) సహకారం మరువలేనిది.

వీరందరితోపాటు ప్రముఖంగా చెప్పుకోవాల్సింది శ్రీమతి విజయ చాముండేశ్వరి, శ్రీ వడ్డి గోవిందరావు (సావిత్రి గారి కూతురు, అల్లుడు) దంపతులకు. వీరు అడుగడుగునా ప్రోత్సహించి, ప్రచురణలలో పాలుపంచు కున్నారు. శ్రీ కె.యోగి (సినీ దర్శకుడు, 'రారా కృష్ణయ్య' ఫేం)... వీరు, "నేనున్నాను మీకేమీ ఇబ్బంది లేదు. నేను పరిశ్రమలో ఎన్నో సంఘటనలకు ప్రత్యక్ష సాక్షిని. నీవెంట నేను నిలబడతాను" అని ప్రోత్సహించారు. వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు.

వీరందరి కంటే ప్రధానమైనవారు, విస్మరించకూడని వారు సావిత్రిగారి అభిమానులు, నా పాఠకులు. వీరి ఆదరణే నాకు శ్రీరామరక్ష !

వీరికి శతకోటి వందనాలు!

నా పాఠకులు యథాప్రకారం నా యీ ప్రయత్నాన్ని కూడా ఆదరించి నన్ను ప్రోత్సహిస్తారని నమ్ముతూ...

మీ ....

*(కంపల్లె రవిచంద్రన్)*



'సావిత్రి!' – ఈ పేరు వినీవినగానే తత్త్వవేత్తలకు అరవిందుడు రచించిన 'సావిత్రి' కావ్యం గుర్తుకు రావచ్చును. పురాణజ్ఞానమున్నవారికి తన ప్రతిభతో యముని ఓడించిన 'సావిత్రి' జ్ఞప్తికి రావచ్చును. కానీ, సినీ ప్రేమికులకు మాత్రం ఆ పేరు విన్నవెంటనే, మహానటి సావిత్రే మదిలో మెదులుతుంది.

అరవిందుని 'సావిత్రి' కావ్యం వలెనే, సావిత్రి కూడా అత్యంత సంక్లిష్టమైంది. ఆమెగాని, ఆమె సాగించిన జీవితంగాని సామాన్యులకు ఒక పట్టాన అర్థమవడం చాలా కష్టం. తత్త్వవేత్తలుగాని శ్రమిస్తే, వారికి అది సాధ్యం కావచ్చును. ఎందుకంటే, ఆమె జీవితం ఓ తాత్త్విక కావ్యానికి ఎంత మాత్రమూ తక్కువ కాదు. నాటి సాధ్వీమణి సావిత్రిలానే, నటీమణి సావిత్రి చిరకాలం యమునితో పోరాడి, తన ప్రతిభతో ఆ సమవర్తిని జయించి, తన కీర్తికాయాన్ని యీ యిలలో మిగుల్చుకోగలిగింది. సూర్యునికి గల అనేక పర్యాయపదాలలో ఒకటైన 'సవితృ' శబ్దం నుంచి 'సావిత్రి' పదం ఉత్పన్నమైంది. ఆ కారణంగా, యమధర్మరాజు తండ్రి అయిన సూర్యుడు కాంతిని వెదజల్లినట్లే, సావిత్రి కూడా కీర్తికాంతుల్ని యీ లోకాన విరజిమ్మింది.

సావిత్రి గుంటూరు జిల్లాలో ఉన్న తాడేపల్లి మండలం, 'చిర్రావూరు' అనే గ్రామంలో, 06.12.1935న పుట్టింది. సావిత్రి తల్లి సుభద్రమ్మ, తండ్రి గురవయ్య. ఇంటిపేరు 'నిశ్శంకరరావు'. వాళ్లది వ్యవసాయ కుటుంబం. ఆయన హరికథలు కూడా చెప్తూండేవారు. సావిత్రి ముఖ్యభూమికను పోషించిన "తోడికోడళ్లు" (1957) చిత్రం చూసిన వారికి, ఆమె ఒకటి రెండు సన్నివేశాలలో నాట్లు వేయడం, గూడ వెయ్యడం వంటి వ్యవసాయపు పనులను ఎంత సమర్థవంతంగా నిర్వహించిందో బాగా గుర్తుండే ఉంటుంది. ఆమె అలా వ్యవసాయపు పనులను అంత నిర్దిష్టంగా చేయగలిగిందంటే అందుకు ప్రధానకారణం, సావిత్రికి ఆమె తండ్రి గురవయ్య నుంచి వారసత్వ సంపదగా లభించినటువంటి వ్యవసాయ సంస్కృతే.

సావిత్రికి ఆరునెలల ప్రాయంలో గురవయ్య మరణించాడు. సావిత్రికి 'మారుతి' అనే ఒక అక్క ఉంది. గురవయ్య, సుభద్రమ్మ దంపతులకు యిద్దరు అమ్మాయిలు తప్ప మగ సంతానం లేదు. భర్త మరణానంతరం, సుభద్రమ్మ తన కూతుళ్లిద్దరినీ తీసుకొని, విజయవాడలో కాపురం ఉంటున్న అక్క దుర్గాంబ యింటికి చేరుకుంది. దుర్గాంబ భర్త కొమ్మారెడ్డి వెంకట్రామయ్య చౌదరి కారు డ్రైవరుగా పని చేస్తూండేవాడు. కుటుంబ పరిస్థితుల కారణంగా ఎనిమిదవ తరగతితోనే సావిత్రి చదువు ఆగిపోయింది. ఆమె నల్లగా ఉన్నా, పెద్దపెద్ద కళ్లతో, ఠీవీగా, ఎంతో ఆకర్షణీయంగా ఉండేది. సావిత్రిలోని యీ విశిష్ట సౌందర్యాన్ని, ఆమె పెద్దమ్మ భర్త వెంకట్రామయ్య తన బంగారు భవిష్యత్తు కోసం పెట్టుబడిగా వినియోగించుకొనదలిచాడు. అందుకోసం అతగాడు రకరకాల ప్రణాళికలను సంసిద్ధం చేసుకోనారంభించాడు. ప్రపంచాన్ని చేతిలో తోలుబొమ్మలా ఆడించాలంటే, మొదట డబ్బు సంపాదించాలి. మన దగ్గర ధనరాశులుంటే, సంఘం దయాధర్మాలకి మనం ఎదురు చూడనవసరం లేదు. అదే పేరు ప్రతిష్ఠలని వెంటబెట్టుకుని మన దగ్గరకొస్తుందన్న భావన బలీయంగా ఉన్నవాడు చౌదరి. మనిషికి కలిగే యీ 'అవసరం' ఉందే.... ఇది మహా చెడ్డది. మనిషిని కీలుబొమ్మ చేసి ఆడిస్తుంది. ఓవేళ అదేగాని సత్యమైతే, సావిత్రి మనస్తత్వం మీద ఆ 'చైల్డ్‌హుడ్ ట్రామా' ప్రభావం చాలా బలంగా పడిందని చెప్పక తప్పదు. పురుషులు, స్త్రీలపై ఆధిపత్యం చూపించి, తమ చెప్పుచేతలలో పెట్టుకోవడం కోసం, వారిని హింసించడ మనేది సర్వసాధారణం. సావిత్రి పెదనాన్న వెంకట్రామయ్య కూడా పురుషుడే కావడం వలన దీనికి అతగాడు ఏమీ అతీతుడుకాడు. అయితే, సావిత్రి, పెదనాన్న తనని ఎంత అణగద్రొక్కాలనుకున్నా, ఏమాత్రమూ అదరలేదు, బెదరలేదు. ఆమె

స్వేచ్ఛాప్రవృత్తిని తనకొక 'డిఫెన్స్ మెకానిజమ్' (రక్షణ వ్యవస్థ)[1]గా నిర్మించుకుంది. అది కొండొకచో స్వైరప్రవృత్తిగా కూడా మార్పు చెందుతూండేది. ఈ విషయంలో 'కన్యాశుల్కం' నాటకంలో నాయిక 'మధురవాణే' సావిత్రికి సరిసాటి.

'కన్యాశుల్కం' (1955)లో 'మధురవాణి' పాత్రను ఎంతో బాగా పోషించి, విమర్శకుల ప్రశంసలను అందుకున్న సావిత్రికి, మధురవాణికి మనస్తత్త్వాలలో చాలా పోలికలున్నాయి.

మధురవాణి తండ్రిముఖం ఎరుగదు. ఈ పురుషాధిక్య ప్రపంచంలో తల్లే ఆమెకు సర్వస్వం. ఆకర్షణీయరూపం, చలాకీతనం, నాట్య, సంగీత కళలలో తగిన అభినివేశమున్న ఆమె మీదే మగాళ్ల చూపులన్నీ కేంద్రీకృతమయ్యేవి. ఈ పరిస్థితులన్నీ సావిత్రికి కూడా వర్తిస్తాయి. అయితే, వీటితో పాటు ఆమెకు పెదనాన్న ఆధిపత్యం అనేది కూడా అదనంగా తోడయింది.

మధురవాణిలో ఎక్కువభాగం 'ఎలక్ట్రా కాంప్లెక్స్'[2], కొంత భాగం 'డయానా కాంప్లెక్స్'[3] కన్పిస్తాయి. తను వాస్తవానికి 'ఇంట్రోవెర్ట్'[4] అయినా, ఆ సంగతి బయట పడకుండా, హృదయాంతరాలలో వేదనని ఎవరూ గుర్తించకుండా ఆమె 'ఎక్ట్రావెర్ట్'[5]గా ప్రవర్తిస్తూ ఉంటుంది.

బాల్యంలోనే తండ్రి మరణం, తండ్రి తర్వాత తండ్రి అంతటివాడైన పెదనాన్న ఆధిపత్యం కారణంగా సావిత్రిలో కూడా మధురవాణి మానసిక లక్షణాలే

---

1. అపరాధ, లజ్జాకరమైన పరిస్థితులనుంచి, ఉద్వేగస్థితినుంచి తనను తాను రక్షించుకొనే ప్రవర్తనా సరణిని రక్షణ వ్యవస్థ (Defence mechanism) అంటారు.

2. తండ్రితో నిషిద్ధ కామసంబంధాలు నెరపాలని కూతురు అంతరాంతరాలలో వాంఛించడం Electra Complex.

3. స్త్రీలలో అణిచి వేయబడిన వాంఛగా ఇది వుంటుంది. మాటలలోనూ, చేతలలోనూ పురుషుడై పోవాలనే కోరిక Diana Complex.

4. స్వీయాంతరంగంమీద దృష్టి నిలిపి ఎప్పుడూ తనలోతానే ఏదో ఆలోచించుకుంటూ, నెమరేస్తూ నలుగురిలో కలవకుండా ఏకాకిగా వుండటం Introvert (అంతర్ముఖత్వం) లక్షణాలు.

5. ఆత్మావలోకనానికి భీతిల్లుతూ, అవసరమైన దానికన్నా ఎక్కువగా సామాజిక జీవితం గడుపుతూ, బయట జరిగే సంఘటనలకు ఎక్కువగా ప్రభావితులు కావటం Extrovert (బహిర్ముఖత్వం) లక్షణాలు.





చోటు చేసుకున్నాయి. మధురవాణిలో లేని 'ఆత్మన్యూనతా భావన'[6] కూడా ఆమెలో చిన్నతనాన ఏర్పడింది. దీనికి కారణం, తననూ, తన తల్లినీ అడుగడుగునా అవమానించే పెదనాన్న పడగనీడలో గత్యంతరం లేక బ్రతుకును వెళ్లదీయవలసిన దుస్థితి. జీవనయానంలో కొందరికి సువాసనభరితమైన, అందమైన పూదోటలు, వెన్నెలరాత్రులు దక్కితే మరికొందరికి ముళ్లకంపలు, చీకటి గుహలు ఎదురవుతాయి. సావిత్రికీ అంతే. తనకు, తన తల్లికీ కావాల్సిన ఆసరా కోసం ముళ్లకంపల్ని భరించింది. తాను, అనుకుంటే, తల్లిని తీసుకొని వేరుపడవచ్చు, కానీ అలా చేయలేకపోయింది. చాలామంది మనుష్యులు స్వతహాగా తాము నమ్మినదానికంటే నలుగురూ ఏమనుకుంటారోననే భయంతో ఆలోచనలు మార్చుకుంటారు. సావిత్రీ అంతే. పెదనాన్న ఇంట్లో ఉన్నా, ఆమె 'అభద్రతా భావన'[7]తో ఎంతగానో బాధపడేది. ఆత్మన్యూనత, అభద్రతా భావనల వలన, ఆమె 'ఐడెంటిటీ క్రైసిస్'[8]కి గురైంది. వీటన్నింటి నుంచి, బయటపడేందుకు, సావిత్రి 'సుపీరియారిటీ కాంప్లెక్స్' (ఆధిక్యతా భావన)[9]ను తనలో పెంపొందించుకుంది. ఇది ఒక 'డిఫెన్స్ మెకానిజం'.

ఇలా యీ మానసిక లక్షణాలన్నీ సావిత్రి ప్రవర్తనా రీతుల్లో ప్రతిఫలించాయి.

సావిత్రికి తన అందం మీద విపరీతమైన నమ్మకం, గర్వం కలగగానే ఎనలేని ఆత్మవిశ్వాసమొచ్చేసింది. అందరితోనూ సరదాగా ఉండడం నేర్చుకుంది. తమాషాగా అందరినీ 'బావగారూ!' అని సంబోధిస్తూ ఆటపట్టించేది. 'అరుణోదయ నాట్యమండలి' అనే నాటక సంస్థ ప్రదర్శించదలచిన నాటకాలలో నటించే అమ్మాయిల ఎంపిక కోసమని కొంగర జగ్గయ్య, సావిత్రి వాళ్ల యింటికి వచ్చిన సందర్భంలో ఆమె అతణ్ణి 'బావగారు' అని సంబోధించి, ఆయన కంగారు పడేలా

---

6. 'ఆడ్లర్' అనే మానసిక శాస్త్రవేత్త ప్రకారం ఆత్మన్యూనతా భావం (Inferiority Complex) రెండు రకాలుగా వ్యక్తమౌతుంది. 1. భద్రత లేనట్లు, గుర్తింపు లేనట్లు, జీవితంలో సర్వం కోల్పోయినట్లు అచేతనలో పేరుకుపోయిన భావనలు. 2. చేతనలో తన ఓటమికి కష్టాలకు యుక్తీకరణతో తప్పించుకోవడం.

7. తనకు రక్షణ లేనట్లుగా, అండగా నిలబడేవారు లేరన్నట్లుగా భయభ్రాంతులకు లోనవ్వడం Insecurity.

8. ప్రతివ్యక్తీ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సమాజంనుండి కోరుకుంటాడు. అటువంటి గుర్తింపు రాలేదని భావించేవారిని ఐడెంటిటీ క్రైసిస్‌లో ఉన్నట్లు భావిస్తారు.

9. వ్యక్తి తన బౌద్ధిక, శారీరక, వ్యక్తిత్వపు శక్తులను అధికంగా అంచనా వేసుకుంటూ, వాటిని యితరుల ముందు తనకు వున్నట్లుగా ప్రదర్శించటమే ఆధిక్యతాభావన.



చేసింది. మధురవాణి లుబ్ధావధాన్లుని 'బావగారూ' అని పిలిచి, నానా అల్లరీ చేస్తుంది. పోలిసెట్టి, హెడ్కనిష్టీబు వంటి మగాళ్లతో ఆమె చాలా చనువుగా ఉంటుంది. నాటకం చివరలో ఆమె పురుష వేషాన్ని ధరించి, సౌజన్యారావు యింటికి వస్తుంది. సావిత్రి 1952లో 'వాహిని' స్టూడియోలో జరిగిన 'సంక్రాంతి' సంబరాలు సందర్భంలో కాబూలీవాలా వేషాన్ని ధరించి, అందరిలో కలియ తిరుగుతూ సందడి చేసింది. పురుషుడిగా మారిపోవాలనే 'దమితవాంఛ'[10] తమలో ఉన్న కారణంగా అటు సావిత్రి, ఇటు మధురవాణి ఒకే విధంగా ప్రవర్తించారని మనం గ్రహించాలి.

సినిమారంగంలో ప్రవేశించిన మొదట్లో "రూపవతి" (1951), "శాంతి" (1952), "చంద్రహారం" (1954), "వదిన" (1955) వంటి సినిమాలలో సావిత్రి, పురుషులను కవ్వించే 'వాంప్' పాత్రలను ధరించింది. తన సహజనటనతో ఆమె ప్రేక్షకులను మెప్పించగలిగింది. ముఖ్యంగా "చంద్రహారం" చిత్రంలో తన అందం




మీద విపరీతమైన నమ్మకం ఉన్న యువతి పాత్రలో ఆమె రాజకుమారుని ఆకర్షించేందుకు చేసిన ప్రయత్నం, ఆ ప్రయత్నం విఫలం కావడం వలన ఆమె

---

10. దమితవాంఛ అంటే అణచివేయబడిన కోర్కె. 'అహం' ఆదర్శానికి తగ్గట్లు తనను తాను మదింపు వేసుకుని, సాధించడం మంచిదికాదని భావించి లేదా అసాధ్యమనుకొని సచేతనంగా ఆ కోర్కెను అంతరాంతరాలలో అణచివేయడం జరుగుతుంది.





**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Savitri**

* * *